# ఫలితం

కోఠీ బస్టాప్‌లో అన్ని రకాల వయసువాళ్ళు రాబోయే బస్సుకోసం ఆత్రంగా వేచి ఉన్నారు. వాళ్ళలో నేనూ ఒకడిని. దాదాపు అరగంట నుంచి ఒక్క బస్సూ రావటం లేదు. ఈ సిటీలో బస్సులు ఎప్పుడొస్తాయో తెలియదు. వచ్చినా సరిగ్గా స్టేజీలో ఆగవు. ఆగినా కనీసం నిల్చోవటానికి కూడా చోటు ఉండదు. సాయంత్రం కావటం మూలాన రష్ ఇంకా ఎక్కువగా ఉంది. అంత రష్‌లోనూ మెరుపుతీగలా మెరిసిపోతున్న ఓ... సుందరి నా దృష్టిన పడింది. అబ్బ... ఎంత అందం. ఆ ముగ్ధ మనోహర సుందరి నడుము వొంపు మిలమిలా మెరుస్తుంది.

సూర్యరశ్మి వెలుగులో... వీరెండమూలాన తెల్లగా ఉన్న ఆమె నుదురు స్వేదబిందువుల్తో మరింత అందంగా అగుపిస్తుంది. అన్ని రకాల అందాల్ని కలబోసి ఆ ... 'బ్రహ్మ' సృష్టించినట్లుందా సదతి. మెడలో గోల్డ్‌చైన్, చేతికి ఫారిన్ వాచీ, చెవుల క్రిందుగా వ్రేలాడే గుండ్రని కమ్మలు. వీటన్నింటినీ చూసి 'గొప్పింటి బిడ్డేరా' అనుకున్నాను. అదేపనిగా ఆమె అం దాన్ని తనివితీరా త్రాగేయాలన్నంత ఆత్రంగా చూస్తున్నారు ఆ బస్టాప్‌లో ఉన్న వాళ్ళందరీ కళ్ళు. వాళ్ళేసైతం ఒక్కక్షణం కళ్ళను ఆమె వైపు సారించి మరీ పోతున్నారు. ఎందుకో నాకు ఆమెకు దగ్గరగా నిల్చోవాలనిపించింది. ఆమెకో పందగజాల దూరంలో హీరోలా పోజుపెట్టి నిలుచున్నాను. ఆమె నన్ను చూసిందో లేదో తెలియదుగాని ఆమె నన్ను చూడటానికి మాత్రం శత విధాలా ప్రయత్నం చేసాను. అలాంటి ప్రయత్నాలన్నీ అక్కడ ఉన్న వాళ్ళలో కొందరు చేస్తూనే ఉన్నారు. అయినా 'శతకోటి లింగాల్లో బోడిలింగం, మనం ఒక లెఖ్ఖా?' అనుకున్నాను. దూరంగా బస్ వస్తున్నట్లు కనబడటంతో నెంబర్ చూస్తు వాళ్ళు గమనిస్తున్నారో లేదో తెలియదుగాని ఎవడి హడావిడిలో వాళ్ళున్నట్లు మాత్రం చెప్పగలను. కొందరు గమనించినా ఏమీ చేయలేక నిస్సహాయంగా నిలుచుండిపోయారు. కాని ఓ రెండు సార్లు అటూఇటూ తిరిగి అప్పుడే వచ్చినట్లు నటిస్తూ ఆమెకు మరింత దగ్గరగా జరిగాను. అప్పుడు పడ్డాయి ఆమె కళ్ళు నాపై. నాకు కావలసిన బస్ నెంబర్ అది అయినా కాపోయినా తను ఏ బస్ ఎక్కితే అదే బస్ ఎక్కాలని నిర్ణయించుకున్న వారిలో నేనూ ఒకణ్ని! రూట్ నెంబర్ 185 కోఠీ నుంచి సనత్‌నగర్. నాకు కావలసిన బస్ అదే. ఆమె ముఖకవళికలు చూసి తనకు కావలసింది కూడా అదే బస్ అయి వుంటుందని అనుకున్నాను. బస్ వచ్చి రావటంతోనే ఎవడి హడావిడిలో వాళ్ళు బస్ ఎక్కే ప్రయత్నంలోనే ఉన్నారు. నా నెధవ బుర్రకో ఐడియా తట్టింది. వెంటనే అమలు పరిచాను కూడా. బస్ ఎక్కే ముందే నా హ్యాండ్ కర్చీఫ్ తీసి విండోనుంచి ఓ సింగిల్ సీటుపై విసిరి సీటుని ఆపగలిగాను. కొందరు మాత్రం ప్లేస్ లేక క్రిందనే నిల్చుండిపోయారు. నేను ఆ సుందరి వెనకాలే లేడీస్ ఎక్సిట్ నుంచి లేని ధైర్యాన్ని కూడగట్టుకుని విక్రమార్కుడిలా లోపలికి దూరిపోయాను. సింగిల్ సీటు చుట్టూ జనం మూగారే గాని కర్చీఫ్ కదిలించేంత ధైర్యం ఎవడికి లేకపోయింది. అందుకే సురక్షితంగా సీటుంది. 'పార్లమెంటులో సీటు దొరుకుతుందేమోగాని సిటీ బస్సులో సీటు దొరకడం మాత్రం మహా కష్టం'. నేను మాత్రం ఆమెను ఓర కంటితో చూస్తూ నా కర్చీఫ్ చేతిలోకి తీసుకుంటూ "కూర్చోండి" అన్నాను.

అన్నానో లేదో 'థాంక్స్' అంటూ టక్కున కూర్చుంది. ఈ ఛాన్సుతోనే అమ్మాయిని మాటల్లోకి దించాలనుకున్నాను. "మీరు ఎక్కడి దాకా?" గొంతు కొంచెం జీరబోయినా ఆమెకు విన పడితే చాలన్నట్లు నెమ్మదిగా అడిగాను. "లక్డీకాపూల్ వరకు..." ఆ తర్వాత ఈ సీటులో మీరే కూర్చోవచ్చు లెండి" నవ్వుతూ అంది. "న ... న...సీటు గురించి కాదు అడుగుతా నేనూ అక్కడివరకే వెళ్ళాలి" అంటుండగానే కండక్టర్ రావటం జరిగింది. మహా చొరవ ఉన్నవాడిలా "మీరు పాసా" అని అడిగాను. లేదు అన్నట్లు తల ఊపింది అంతే... అదే... అదనుకుని "రెండు టిక్కెట్లు లక్డీకాపూల్ దేవ్ భయ్" అన్నాను. తన టిక్కెట్టు నేను తీసుకోవటం, అనుకోని ఈ హఠా త్పరిణామానికి ఎంతో రాద్ధాంతం చేస్తుంది అనుకున్న నా ఊహ తారుమారై ఓ చిన్న చిరుమందహాసం తన పెదవులపై ప్రదర్శించి మూగగా "థాంక్స్" అన్నట్లు చూసింది. ఇదంతా బస్‌లో మూడు తలకాయలు మాత్రం ఆమె ప్రయత్నం విరమించుకుని మధ్యలోదిగిపోయారని మాత్రం తెలుసు. ఆమె ప్రక్కన నిల్చోవటం మూలాన బస్సు బ్రేకు పడ్డప్పుడల్లా మెత్తగా ఆమె భుజాలు నా కళ్ళకు రాసుకుంటూనే ఉన్నాయి. ఒక్కోసారి నేనే కావాలని ఆ ప్రయత్నం ఎవరూ గమనించకుండా చేసాను కూడా! అయినా రవ్వంతైనా ఆమె చూపులో కోపం ప్రదర్శించకపోగా చిరునవ్వుల్తో ఉక్కిరి బిక్కిరి చేసింది. అబ్బ... ఎంతటి అదృష్టం! ఎక్కడెక్కడి లైన్లు క్లియర్, గ్రీన్ సిగ్నల్ ఇచ్చి నట్లు ఫీలయ్యాను. "హీరోనంటే నువ్వేరా?" మొత్తానికి పిట్టని ట్రాప్‌లో పడేశావు. ఇంత మంది చూపులు అయస్కాంతంలా ఆకర్షించిన ఆమెను వదిలి పెడితే...? అమ్మో ఇంకేమన్నా ఉందా..: స్నేహబృందం ఏమంటుంది? న ...న... చేతకాని నాజమ్మా అంటుంది. ఇలాంటి ఛాన్స్ అందరికీ రాదు. వచ్చినా సద్వినియోగం చేసుకునే కెపాసిటీ అందరికీ ఉండదు. గోహెడ్ ...ఫైవ్‌స్టార్ హోటళ్ళన్నీ ఒక్కసారి తలుచుకున్నాను. 'హోటల్ బ్లూమూన్' బాగానే ఉంటుంది. కాకపోతే కాస్ట్లీ అయినా ఫరవాలేదు. మహా అంటే ఓ వెయ్యి రూపాయలు వదుల్తాయి. బిజినెస్‌లో ఎంత రావటం లేదు. ఓ రెండు మూడు మందు పార్టీల ఖర్చు...ఓస్... ఇంతే కదా అని సర్ది పెట్టుకున్నాను.

బస్సు కుదుపు, కండక్టర్ లక్డీకాపూల్ అన్న అరుపు సైమల్ టేన్నియస్‌గా జరగటంతో నా ఆలోచనలకు ఆనకట్టపడింది. అప్పటివరకు ఓరగా చూపును ఆమెపై కేంద్రీకరిస్తున్న నేను తేరుకుని 'ఇక దిగుదామా' అన్నాను. తనూ ఆ ప్రయత్నంలోనే ఉన్నట్లు లేచి నా వెనకాలే రావటం గమనిస్తూనే ఉన్నాను. అదేం విచిత్రమోగాని బస్సు సగానికి పైగా ఖాళీ అయింది. పిల్లా, పెద్దా, ముసలి ముతక వాళ్ళేమిటి సమస్తం దిగిపోయారు అప్పుడనుకున్నాను. "పాపం...కాసేపైనా ఆమెను చూస్తూ కూర్చోవచ్చన్న ఉద్దేశంతో బస్ ఎక్కి ఉండవచ్చేమో? పూర్ ఫెలోస్! నాలో నేనే నవ్వుకున్నాను. సామాన్యంగా రోమియోలు అమ్మాయిల్ని వెనకాతల్నుంచి ఫాలో చేస్తుంటారు. కాని ఇక్కడ నేనో ట్రిక్కును ప్రదర్శించాను. పెద్ద మనిషి తరహాగా ఆమెకంటే ఓ పదిగజాల

కె. హరనాథ్

దూరంలో తను ఏ దారిన వస్తుందో అదే దారిన క్రీగంట కనిపెడుతూ నేను ముందు నడుస్తున్నాను. నేను తనని గమనిస్తున్న విషయం తనకి కాదు గదా తనను సృష్టించిన బ్రహ్మకు కూడా తెలియనంత గంభీరంగా నడుస్తున్నాను. ఇప్పటి వరకు బస్‌లో నేనే మాట్లాడించటం జరిగింది.

ఒకవేళ నాతో పరిచయం పెంచుకోవాలన్న ఉద్దేశ్యం ఏ కోశాన ఉన్నా తనే మాట్లాడిస్తుంది. అందుకే నా వీక్‌నెస్ కనబడనీయకుండా అలా మెల్లగా నడుస్తున్న నాకు...'ఎక్స్‌క్యూజ్ మీ...మీరు ఇక్కడే...ఐ మీన్ లక్డీకాపూల్‌లోనే ఉంటారా?' అంటూ ఆమె సన్నటి కోయిల కంఠం నన్నొక చిరు విద్యుద్ఘాతంలా వచ్చి తాకింది. ఒక్కసారిగా ఒళ్ళంతా జలదరించింది. నా ఎస్టిమేషన్ నిజమైంది. నేనూహించినట్లు ఆ కోకిల కంఠం ఆ సుకుమారిదే! రూపానికి తగిన కంఠం ఎంత మధురంగా ఉంది. తంతే బూరెల గంపలో పడ్డట్లయ్యింది నా పని. మెత్తగా నా చెవిన సోకిన ఆమె మాటలకు "ఆహ్...లేదండి ఇక్కడ ఈగల్ బార్ మరియు రెస్టారెంట్‌లో ఓ లిక్కర్ డీలర్‌ని కలుద్దామని వచ్చాను." చెప్పాను. ఆమె అడిగిన తరువాత నేను కూడా ఏదో ఒకటి అడగటంత సమంజసంగా తోచి అడిగాను. "మీరు ఇక్కడే ఉంటారా అని?" "లేదు! ఇక్కడ టెలిఫోన్ ఎక్చేంజ్‌లో ఓ ఫ్రెండుంటే కలుద్దామని వచ్చాను దానిది నైట్ డ్యూటీ అని తెలుసుకుని వచ్చాను.' సింపుల్‌గా సమాధానమిచ్చింది. ఇలా మాట్లాడుతూ ఇద్దరం హోటల్ ద్వారకాముందు చేరుకున్నాం. నేనే అన్నాను. "కాఫీ తాగివెళ్దామా...? మీకు అభ్యంతరం లేకపోతేనే."




"ఓ ష్యూర్! నేనే అందామనుకుంటున్నాను. మీరే అన్నారు. పకపకా నవ్వుతూ అంది. ఎంత బాగా నవ్వుతుంది. ముత్యాల్లాంటి పలువరస ఒక ప్రత్యేకతను కలిగి ఉంది. హోటల్‌లోకి ప్రవేశించేముందు మెల్లగా తన భుజాలు నాకు తగిలించింది. పులకించిపోయాను. భుజాలు రాసుకుంటూనే ఇంత పులకింత ఓహ్.. ఒక్క క్షణం ఊహల్లో తేలిపోయాను. ఇద్దరం ఫ్యామిలీ రూమ్‌లో ఓ మూల కూర్చున్నాం. కూర్చుంటున్నప్పుడు ఆమె కాళ్ళకి నా కాళ్ళను మెల్లగా తాకించటం నా వంతైంది. దానికి తోడుగా తన కాళ్ళను పట్టించుకోనట్లు నా వైపుకి వదిలేసింది. ఆమె కాలిస్పర్శ తాకటంతో ఒళ్ళంతా జివ్వున లాగినట్లనిపించింది. ఆ క్షణంలో నా కళ్ళు జారీ జారనట్లున్న పమిటపైకి మళ్ళాయి. గోల్డ్ చైన్‌ని చూసి ఈర్ష్య కలిగింది. కనీసం ఆ గోల్డ్‌చైన్‌ని అయినా అయి ఉంటే బాగుండేదనిపించింది. పొంగివస్తున్న టెన్షన్‌ని కంట్రోల్ చేసుకోలేకపోయాను. 'సముద్రానికి లోతూ ఆకాశానికి అంతూ లేనట్లే ఈ 'సెక్స్'కి కూడా ఓ పరిధి లేదన్నది నిజమనిపించింది. ఏమైనా ఓ వింత అనుభవం. ఓ మూల నుంచి సన్నగా శ్రవ్యంగా పాట వినబడుతుంది.

"నువ్వు అడిగింది ఏనాడైనా లేదన్నానా...
నువ్వు రమ్మంటే ఎక్కడికైనా రానన్నానా"

పాట ఎంత బావుంది అన్నట్లు ఆమెవైపు చూశాను. తను చిరుమందహాసంతో పాట ఎక్సెలెంట్ అన్నట్లు మనసుతోనే సమాధానం చెప్పింది.

ఆ హోటల్‌కి రావటం తనకి క్రొత్తగా మోలు. అందుకేనేమో ఆమె అడిగింది. "ఫేస్ వాష్ చేసుకోవాలి టాయిలెట్ చూపించమని"

అదిగో అది జెంట్స్ టాయిలెట్, అటు ప్రక్కన లేడీస్ టాయిలెట్ అంటూ నపుడు వ్రేలితో చూపించాను. తను వెళ్ళి రావటంతో నేనూ టాయిలెట్‌కి వెళ్ళి రావాలనుకున్నాను. నా చేతిలో ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ని తన చేతికందిస్తూ జాగ్రత్త అంటూ టాయిలెట్‌లోకి వెళ్ళాను. ఒక్కసారి అద్దంలో ముఖాన్ని చూసుకున్నాను. చెదిరిన జుట్టును సవరించుకుని, ముఖం వాష్ చేసుకుని కొంచెం ట్రిమ్ముగా తయారై టాయిలెట్‌నుంచి బయటకు వస్తూనే ఆమె కనబడకపోవడంతో స్పృహ తప్పినంత పనైంది. కాసేపు భూమి బద్దలై చుట్టూ ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్లనిపించింది. ఆమెకోసం పరిసర ప్రాంతాలన్నీ వెదికాను ఇంకెక్కడుంటుంది. ఎప్పుడో జనారణ్యంలో కలిసిపోయి ఉంటుంది. పరిస్థితి అర్థమైంది. ఒకటా రెండా "యాభైవేలు" అక్షరాలా అరలక్ష! అప్పుడు దిగింది నా "మదపిచ్చి" ఛీ...ఛీ.. హ్యాండ్‌బ్యాగ్‌ని తనకి ఇవ్వకుండా ఉండాల్సింది. ఎవరో గుండెల్ని పిండి చేస్తున్నట్లనిపించింది. ఆంధ్రాబ్యాంక్ లక్డీకాపూల్ ఈవినింగ్ బ్రాంచ్‌లో డ్రాఫ్ట్ తీసుకుందామనుకున్నాను. ఒక్క క్షణంలో ఎంత విషాదం! చుట్టూరా లైట్లు వెలుగుతున్నా చీకట్లు కమ్ముకుంటున్నట్లనిపించింది. ఎవర్ని చూసినా మసక మసగ్గా అవుపడుతున్నారు. ఆ క్షణంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలు ఒక్కసారిగా కళ్ళ ముందు కదలాడుతున్నట్లనిపించింది.

●

## వక్త

"కరెంట్ తెప్పిస్తాను. రోడ్ వేయిస్తాను. మీ పల్లెని పట్నంగా మారుస్తాను. మీరు నాకే ఓటు వెయ్యండి" తన వాగ్దానాలలో పల్లెపల్లెనీ హోరెత్తించేస్తున్నాడు మంత్రి మంగారావు. అతని ఆవేశానికి పి.ఏ. ఆందోళన చెందాడు.

"సార్ మీరు ఇన్నేసి వాగ్దానాలు చేసెయ్యకండి. ప్రజలు దించెయ్యగల్రు" ఆదుర్దాగా చెప్పాడు పి.ఏ.


"ఆ!... ప్రజలు చెవిలో పువ్వు పెట్టుకుని లేరు. 'గొప్పవక్త ఎప్పుడూ గొప్పకర్త కాడ'నే విషయం ఆళ్ళకి బాగా తెలుసు. అంచేత ఆళ్ళు నమ్మేదీలేదు. మనం చేసేదీ లేదు. ఆనక ఆళ్ళు మన్ని దించేదీ లేదు. డోంట్‌వర్రీ..." బొజ్జ నిమురుకుంటూ చెప్పాడు మంగారావు.

చెవులు మూసుకుని నోరు తెరిచాడు పి.ఏ. ప్చ్... ప్రజాస్వామ్యం!

— అగస్త్య ప్రగడ హేమంత

# మ్యారేజ్ డే

* మీ పెళ్ళినాటి ఫోటోను పంపించినచో ఈ శీర్షికలో ప్రచురించగలము.



వరుడు: కె. గోపాలయ్యనాయుడు,
వధువు: సుభాషిణి,
వివాహతేదీ: 31–7–73,
స్థలం: తుమ్మూరు

●



వరుడు: బి.వి. మహేశ్వర్ రెడ్డి,
వధువు: శ్రీలక్ష్మి,
వివాహతేదీ: 28–8–89,
స్థలం: పైడిపాలెం, సింహాద్రిపురం (మండలం)

●